

నల్లగొండ
సత్యనిష్ఠ
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

13 మంగళవారం అక్టోబర్ 2026 పేజీలు: 3


## చిన్న మట్టపల్లి గ్రామంలో ఘనంగా బతకమ్మ సంబరాలు



**విఆర్ పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా విఆర్ పురం మండలంలోని చిన్న మట్ట పల్లి గ్రామంలో రోడ్డు గుంపులో సోమవారం మహిళలు బతకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి రంగు రంగుల పూలతో బతకమ్మలను అందంగా అలంకరించి బతకమ్మ పాటలు పడుతూ బతకమ్మ పండుగ సంస్కృతి సంప్రదయాలకు ప్రతికగా నిలుస్తుందని ప్రకృతిని ఆరాధించే విశిష్ట మైన పండుగ గౌరి దేవుని ప్రకృతి స్వరూపంగా కొలుస్తరన్నారు తంగేడు గునుగు చామంతి బంతి వంటి పూలతో బతకమ్మలను పేర్చి పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని మహిళలు ప్రే ర్కొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- **2లక్షల ఉద్యోగాలు ఎక్కడ? నిరుద్యోగులను నిట్టనిలువునా ముంచిన కాంగ్రెస్ పాలన**
- **కాంగ్రెస్ పాలనకు పట్టభద్రులే బుద్ధి చెప్పాలి**
- **బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి**
- **మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ - అక్టోబర్ 12 (సత్యన్నిష్ఠ):** వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించేందుకు కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామంలో నడిగూడెం మండల నాయకులతో కలిసి ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మండల నాయకుల కు దిశానిర్దేశం చేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరు గా నమోదు చేయించే బాధ్యత ను నాయకులందరూ సమన్వయం తో చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కంకణ బద్ధులై పని చేయాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీల ను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల ను పట్టభద్రుల్లోకి బలంగా తీసు కెళ్లాలని సూచించారు. ఓటర్ల నమోదు, పర్యవేక్షణ కోసం ప్రతి గ్రామం లో సమన్వయ కర్తలను నియమించినట్లు తెలిపారు. గ్రామాలు, మండలాల వారీగా ప్రైవేట్ ఉపాధ్యా యులు, అధ్యాపకు లు, వైద్యులు, న్యాయ వాదులు, బ్యాంకు ఉద్యోగుల తో పాటు డిగ్రీ పూర్తి చేసి మూడేళ్ల నిండిన అర్హులైన పట్టభద్రుల ను కలిసి ఓటరు గా నమోదు చేయించాలని సూచించారు. గతం లో ఓటు నమోదు చేసుకున్నవారు సైతం తాజా ఓటరు జాబితా కోసం నిబంధనల ప్రకారం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరాన్ని వారికి వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, నిరుద్యోగులు, యువత, ఉద్యోగుల సమస్యల పై ప్రజల్లో చర్చ జరగాలని బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతం లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాల ను ఆధారాలతో ఎండ గట్టాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధించే విజయం రాబోయే సాధారణ ఎన్నికల కు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపు తుందని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త కు బాధ్యత గా సమష్టి గా పని చేస్తే బీఆర్ఎస్ విజయానికి బలమైన పునాది వేయ వచ్చని అన్నారు. పార్టీ శ్రేణులంతా సమన్వయం తో పని చేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు పూర్తయ్యేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

## ఎండిపోయిన పంటలకు ఎకరాకు 30వేల నష్టపరిహారం చెల్లించాలి

- **వేసంగి పంటలు పండించం, ఎకరానికి 30,000 ఇవ్వండి.**
- **సాగర్ చివరి భూముల వరకు సాగునీరు ఇవ్వాలి**
- **తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్**



**కోదాడ - అక్టోబర్ 12 (సత్యన్నిష్ఠ)** తీవ్ర వర్షాభావం, విద్యుత్ కోతల కారణంగా దెబ్బ తిన్న పంటలకు ఎకరాకు 30,000 చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య, ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస రావు, రైతు సంఘాల నాయకుల తో కలిసి ఆర్డీవో సూర్య నారాయణ ను కలిసి వినత పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బొల్లు ప్రసాద్ మాట్లాడు తూ పంట నష్ట పోయిన రైతులందరి కీ ఎకరాకు 30 వేల పరిహారం అందించడం తో పాటు కౌలు రైతుల కు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేసి పంట నష్ట పరిహారాన్ని వారికే నేరుగా అందేలా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకాన్ని (ఫసల్ బీమా) సక్రమంగా అమలు చేయాలని, సాగర్ ఎడమ కాలువ కు కోతలు పూర్తయ్యేంత వరకు నీటిని విడుదల చేయాలని చివరి భూముల వరకు సాగు నీరు అందేల చూడాలని కోరారు. ప్రభుత్వం వేసంగి పంట వేయ్యొద్దంటున్నందుకు ఎక రానికి 30000 రూపాయ లు ఇవ్వాలని ముస్సిపాలిటీ గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని వర్తింప జేసి వ్యవ సాయ కార్మికుల కు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు వేణు గోపాల్ , గొట్టె ముక్కల కోటి నారాయణ, వెంకటరావు, కనగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు, ఆత్మవిశ్వాసానికి కరాటే సాధన ఎంతో ముఖ్యం

- **భారత్ పబ్లిక్ స్కూల్‌లో కరాటే బెల్టులు, సర్టిఫికెట్ల పంపిణీ**
- **మంత్రి ప్రగడ శ్రీధర్ రావు**

**కోదాడ - అక్టోబర్ 12 (సత్యన్నిష్ఠ)**కరాటే శిక్షణ విద్యార్థుల కు ఆత్మ విశ్వాసం తో పాటు ఆత్మ రక్షణ కు ఎంత గానో ఉపయోగ పడు తుందని భారత్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మంత్రి ప్రగడ శ్రీధర్ రావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణం లో జపాన్ కరాటే అసోసియేషన్ వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, చోట ఖాన్ కరాటే ఆధ్వర్యం లో గత నెలలో జరిగిన బెల్ట్ పరీక్షల్లో ప్రతిభ కన బరిచి ఉత్తీర్ణు లైన విద్యార్థుల కు ఆయన వేడుక లో బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ?కరాటే ఏకాగ్రత ను పెంపొంది స్తుందని శ్రీధర్ రావు తెలిపారు. మాస్టర్ సూర్య మాట్లాడు తూ క్రమ శిక్షణ ప్రతి ఒక్క విద్యార్థి కి విజయాలను తెచ్చి పెడు తుందని, కరాటే సాధన ద్వారా శరీర దృఢత్వం తో పాటు జీవితం లో ఉన్నత శిఖ రాలకు ఎదుగు తారని అన్నారు. ఈ కార్యక్రమం లో కరాటే విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులకే అన్యాయం




**సత్యనిష్ట ఆర్ సి హుజూర్నగర్ గరిడేపల్లి:** పొనుగోడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత పాటించకుండా అధికారులు రాజకీయ నాయకులు కుమ్మక్కై అర్హులైనా నిరుపేదలకు నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారు అని అదే గ్రామానికి చెందిన వికలాంగ యువకుడు మద్దెమడుగు అరవింద్ ఆరోపించారు సోమవారం మండల కేంద్రంలోని ఎం పిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ డేలో ఎంపీడీఓ వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిబంధనల ప్రకారం ప్రభుత్వం 5% ఇండ్లు వికలాంగులకు కేటాయించాలని చెప్పిన క్షేత్ర స్థాయిలో అధికా రులు మాత్రం పూర్తిగా పక్కన పెట్టారన్నారు. సంవత్సరానికి లక్ష యాభై వేల రూపాయల లోపు ఆదాయం ఉన్నవారికి మాత్రమే ఇవ్వాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా సంవత్సర ఆదాయం మూడు లక్షల పైబడిన వారికి, ఫోర్ వీలర్ కలిగిన వారికి, ఒకే కుటుంబ సభ్యులపై నాలుగు ఎకరాల పైగా భూమి ఉన్న వారు పైరవి ద్వారా లబ్ధిదారులుగా మారిపోయారన్నారు. ఎల్3 లో ఉన్నవారిని ఎల్1 లోకి మార్చి అర్హులకే అందాల్సిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అనర్హులకు అందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎంపీడీఓ, కలెక్టర్ గారు తక్షణమే స్పందించి అనర్హులను తొలగించి నిజమైన నిరుపేద అర్హులకు అందించాలని ఇందిరమ్మ ఇండ్లల్లో జరుగుతున్న అక్రమాలపై ఏసీబీ తో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

## శ్రీ గాయత్రి దేవి అవతారంలో అమ్మవారు

- కొండూరు గ్రామంలో ఘనంగా పూజా కార్యక్రమాలు



**మర్రిగూడ-సత్యనిష్ఠ :** నల్గొండ జిల్లా, మర్రిగూడ మండలం పరిధిలోని కొండూరు గ్రామంలో దేవీ నవరాత్రుల/పండుగ వేడుకల్లో భాగంగా సోమవారం రోజునా అమ్మవారు శ్రీ గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయం/మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అత్యంత సుందరంగా అలంకరించిన వేదికపై కొలువుదీరిన గాయత్రి దేవిని దర్శించుకోవడానికి గ్రామస్థులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ పవిత్ర పూజలతో కొండూరు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఇందిరమ్మ ఇళ్లపై సర్పంచుల పాత్ర ఏది

- **ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి మర్రిగూడ సర్పంచుల ఫిర్యాదు**



**మర్రిగూడ-సత్య నిష్ఠ :** పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల పథకం' గ్రామ స్థాయిలో కొత్త చర్చకు తెరలేపింది. లబ్ధిదారుల ఎంపిక, రెండో జాబితా తయారీపై జరుగుతున్న ప్రచారంపై హౌసింగ్ శాఖ అధికారుల నుంచి సరైన సమాచారం అందకపోవడంపై గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మర్రిగూడ మండలంలోని ఐదు గ్రామాల సర్పంచులు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అధికారిక సమాచారం లేక ఇబ్బందులు గ్రామాల్లో ఎవరు అర్హులు? ఎవరికి ఇల్లు అవసరం? అనే అంశాలపై ప్రజలకు అవగాహన ఉన్నప్పటికీ, అధికారుల నుంచి స్పష్టమైన సమాచారం అందుబాటులో లేకపోవడంతో గ్రామస్తులకు సమాధానం చెప్పడం కష్టంగా మారిందని సర్పంచులు పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, అర్హతల పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ, నిర్మాణాల పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ ల పాత్ర ఏమిటో అధికారులు తక్షణమే స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు.

**సర్పంచుల ముఖ్య డిమాండ్లు:**

పారదర్శకత – గ్రామసభలకు ప్రాధాన్యం: అర్హుల జాబితాలను ప్రజల ముందు ఉంచి, గ్రామసభల ద్వారానే ఎంపిక ప్రక్రియ చేపట్టి సందేహాలను నివృత్తి చేయాలి.

ఇందిరమ్మ కమిటీల్లో సర్పంచుల బాధ్యతలు, అధికార పరిధిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి.

అధికారులు, గ్రామపంచాయతీ, ఇందిరమ్మ కమిటీల మధ్య సరైన సమన్వయం ఉంటేనే అర్హులైన పేదలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండలానికి చెందిన:వల్లంసంతోష్‌యాదవ్ (యర్రగడ్డపల్లి సర్పంచ్) రొక్కం భాస్కర్ రెడ్డి (అజిలాపురం సర్పంచ్) కమ్మిచిచ్చు వెంకటేష్ (తమ్మడపల్లి సర్పంచ్) రాములమ్మ (సరంపేట సర్పంచ్) సీతారాం నాయక్ (కొండూరు సర్పంచ్) పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం



**కోదాడ - అక్టోబర్ 12 (సత్యనిష్ఠ)** సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారం ఉందని సమాచార హక్కు చట్టం నియోజకవర్గం అధ్యక్షులు గడ్డం అంజి అన్నారు. చట్టం అమల్లోకి వచ్చి 21 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా అంజి ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమం లో కోదాడ డి.ఎస్.పి, ఆర్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు సామాన్యుడి కి, ఏ ఆఫీస్ కి వెళ్ళిన పని చేయించు కోవడం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యం లో భారత ప్రభుత్వం అక్టోబర్ 12, 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారతదేశం అంతట అమల్లోకి వచ్చిందని దీనిని ఉపయో గించు కొని ప్రభుత్వ పనుల కై సమాచారాన్ని పొందవచ్చు అని అన్నారు. గతంలో పార్లమెంటు మరియు విధాన సభ లేక విధాన పరిషత్ సభ్యుల కు గల, ఈ సౌకర్యాన్ని, ఈ చట్టం ద్వారా ప్రజల అందరికీ కలిగింది. ప్రభుత్వ అధికారులు అడగక పోయినా వారంతట వారే విధి విధానాలు ఉద్యోగు ల బాధ్యతలు మొదలైన 17 అంశాల గురించి సమాచారం ఇవ్వాలి, దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో, సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అప్లై అధికారి పేర్లు వారి ఫోన్ నెంబర్లను ప్రజలకు కనిపించే విధంగా బోర్డు మీద స్పష్టంగా రాసి ఉంటుంది తెలిపారు. సమాచారం కు చట్టంలో మొత్తం ఆరు అధ్యాయాలు 31 సెకండ్లు ఉన్నాయి అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఏనుగుల వీరాంజనేయులు, బాణాల అబ్రహం, నూరుద్దీన్, జగన్ మోహన్ రావు, ఏ వెంకటేశ్వర్లు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ నూతన అధ్యక్షులకు ఘన సన్మానం

- **ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్**



**హైదరాబాద్-అక్టోబర్ 12(సత్య నిష్ఠ):** తెలంగాణ హైకోర్టులో నూతనంగా ఎన్నికైన తెలంగాణ బార్ కౌన్సిల్ అధ్యక్షులు సాముల వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ లను ఏ.కె ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఫోటో క్యాప్షన్: బార్ కౌన్సిల్ అధ్యక్షులు సాముల వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ లను సన్మానిస్తున్న ఏ.కె ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్.

## ఐదేళ్ల చిన్నారి మోజెస్ అరేలియాను దారుణంగా హత్య చేసిన వాచ్ మెన్ విక్రమ్‌ను ఎన్కౌంటర్ చేయాలి

**బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్-అక్టోబర్ 12( సత్య నిష్ఠ):** డబ్బు కోసం ఐదేళ్ల చిన్నారిని దారుణం గా చంపిన దుర్మార్గుడైన విక్రమ్ ను ఎన్కౌంటర్ చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పోలీస్ వారికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాదు లోని బొల్లారం కి చెందిన మోజెస్ అరేలియా ఐదేళ్ల పసిపాపను అత్యంత దారుణంగా చంపి కాళ్లు చేతులు కట్టేసి శరీరానికి పెద్ద రాయి కట్టి నీటి సంపులో పడేసి తల్లిదండ్రులకు తీరని వేదనను మిగిల్చాడని అతనిని కూడా అదే మాదిరిగా శిక్షించాలని లింగం గౌడ్ పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు.

# ఏజెన్సీలో ఆగని దోపిడీ

- **సహజ సంపద అక్రమ రవాణా, ప్రయాణికులపై ఇష్టానుసార వసూళ్లపై ఏ ఎస్ పి తీవ్ర ఆగ్రహం!**
- **చింతూరు ఐ టి డి ఏ కార్యాలయంలో ఏపీవోకు వినతిపత్రం అందజేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం**

**చింతూర్-సత్యనిష్ఠ :** పోలవరం జిల్లా, చింతూరు ఏజెన్సీ ప్రాంతంలో సహజ సంపద దోపిడీ రోజురోజుకు పెరిగిపోతోందని, మరోవైపు సామాన్య గిరిజనులు, ప్రయాణికులపై అక్రమ వసూళ్లతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం చింతూరు ఐ టి డి ఏ కార్యాలయంలో ఏపీవో ను సంక్షేమ పరిషత్ బృందం నేరుగా కలిసి, ఏజెన్సీలో జరుగుతున్న రెండు ప్రధాన అక్రమాలపై సమగ్ర వినతిపత్రం అందజేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

**అక్రమ తెల్లారాయి మైనింగ్ దోపిడి**

చింతూరు మండలం, కల్లేరు పంచాయతీ పరిధిలోని కుయుగూరు గ్రామ సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ ఎత్తున రాళ్లను (తెల్లరాయి/క్వార్ట్జ్) తవ్వి, గుట్టలుగా పోసి అక్రమంగా తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై ఆదివాసి సంక్షేమ పరిషత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ అక్రమ




తవ్వకాలపై గతంలో పత్రికల్లో వార్తలు వచ్చినా, స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో స్పందించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. రెవెన్యూ, అటవీ మరియు గనుల శాఖ అధికారులు సంయుక్త తనిఖీ నిర్వహించి, అక్రమంగా డంప్ చేసిన ఖనిజాన్ని, యంత్రాలను సీజ్ చేయాలని కోరారు.

**కూనవరం – రుద్రమకోట బోటు ప్రయాణికులపై ఇష్టానుసార చార్జీలు**

ఇక కూనవరం – రుద్రమకోట గోదావరి నది ఫెర్రీ (బోటు) పాయింట్ వద్ద ప్రయాణికులు, గిరిజనులు మరియు వాహనదారుల నుండి నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా అధిక చార్జీలు వసూలు చేస్తూ సాగిస్తున్న దోపిడీపై ఏ ఎస్పీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫెర్రీ పాయింట్ వద్ద అధికారిక టారిఫ్ బోర్డులను ప్రదర్శించకపోవడం వల్ల, బినామీ ఆపరేషన్ల ద్వారా కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా ప్రయాణికులపై దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారిక ధర కంటే రెట్టింపు, మూడు రెట్లు అధికంగా వసూలు చేస్తూ గిరిజనులను నిలువునా దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఈ అక్రమ బినామీ దందాల వెనుక కొందరి మద్దతు ఉందని, దీనిపై గతంలో పి జి ఆర్ ఎస్ ద్వారా ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు.

**ఏఎస్పి హెచ్చరిక**

"ఏజెన్సీలో గిరిజనుల హక్కులను, సహజ వనరులను కొల్లగొట్టే ఏ అక్రమాలను ASP చూస్తూ ఊరుకోదు. కుయుగూరు మైనింగ్ అక్రమాలపై మరియు కూనవరం ఫెర్రీ పాయింట్ వద్ద జరుగుతున్న దోపిడీపై వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఫెర్రీ లీజును రద్దు చేయాలి. లేనియెడల గిరిజనులను సమీకరించి ప్రత్యక్ష ఆందోళనకు దిగుతాము." ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తలు పెనుబల్లి గణేష్, కుంజ రామకృష్ణ, సొందె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో జెబిఎస్ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ





**నల్లగొండ-అక్టోబర్ 12 (సత్యనిష్ఠ):** నల్లగొండ మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య హాకీ పోటీలలో జె బి ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

**ఎంపికైన విద్యార్థులు**

14 ఏళ్ల లోపు – బాలురు– మహమ్మద్ సిద్దిక్, మహమ్మద్ అర్ఫాన్, జాన్సన్

14 ఏళ్ల లోపు – బాలికలు: జార అంజుం, ఆసియా

17 ఏళ్ల లోపు – బాలురు––మహమ్మద్ రెహాన్, మహమ్మద్ ఆతిఫ్

17 ఏళ్ల లోపు – బాలికలు:లి జె. సిరి, వి. ద్రాక్షిత, చిత్రలేఖ, పూజిత

ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు కె.రామకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు మహమ్మద్ అలీమ్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలోనూ రాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

## మనోరమ బ్యాంకెట్ హాళ్లు ప్రారంభించుకోవడం అభినందనీయం



**నల్గొండ-అక్టోబర్ 12 ( సత్య నిష్ఠ):** నల్గొండ పట్టణంలో హోటల్ మనోరమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు విశాలమైన బ్యాంకెట్ హాళ్లను స్థానిక మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ నల్గొండ పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన సౌకర్యాలతో బ్యాంకెట్ హాళ్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వివాహాలు, నిశ్చితార్థాలు, పుట్టినరోజు వేడుకలు, ఇతర శుభకార్యాలకు అనువుగా రెండు విశాలమైన హాళ్లను అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. అతిథులకు రుచికరమైన ఆహారం, విశాలమైన పార్కింగ్ సౌకర్యం కల్పిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వ్యాపార సంస్థలు వినియోగదారుల నమ్మకాన్ని పొందుతూ అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ, స్థానిక కార్పొరేటర్లు ఏదుల శ్రీధర్ రెడ్డి, గుమ్మల జానకి మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఒంగోలు లక్ష్మయ్య, పున్న గణేష్,కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, దోనాల నాగార్జున రెడ్డి, కత్తుల రాంబాబు, పాల్గొన్నారు.

## ముంబైలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ముంబై-అక్టోబర్ 11( సత్య నిష్ఠ):** ముంబై తెలుగు కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోరివలి ఈస్ట్‌లో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరంలా ఈ ఏడాది కూడా ముంబై నలుమూలల నుంచి వచ్చిన తెలుగు ఆడపడుచులు ఒకేచోట చేరి సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు బతుకమ్మ ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. గత ఆరు సంవత్సరాలుగా తమ సంప్రదాయాన్ని ముంబైలో నిలపాలనే లక్ష్యంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజలు కలిసి ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ గోపాల్ శెట్టి, ఎమ్మెల్యే సంజయ్ ఉపాధ్యాయ, తెలుగు ప్రముఖులు భాస్కర్




నాయుడు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తెర శంకరయ్య, మధు నాయుడు, హనుమాన్ మేకల, శ్రీనివాస్, ఈలిజాల శ్రీనివాస్, మేకల హనుమంతు, గాజుల నర్సిరెడ్డి, మధుసూదన్ రావు, అంబాల రవీందర్, దౌల యాదయ్య, గాజుల మహేష్, గుమ్ముల వెంకటేష్, ముప్పిడి మారయ్య తదితరులు పాల్గొన్నారు.